విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 19, మార్చి - 2024 4 పేజీలు

వైసిపి హయాంలో నెల్లూరులో అభివృద్ధి శూన్యం-కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : చిలకలూరిపేటలో కూటమినిర్వహించిన ప్రజాగళ విజయవంతంఅవడంతో వైఎస్ఆర్కాంగ్రెస్పార్టీవణికిపోతుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు. ఐదేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నెల్లూరు సిటీలో అభివృద్ధి ఏమీ జరగలేదని.. అయన ఆరోపించారు..తెలుగుదేశం హయాంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణచేసినఅభివృద్ధికార్యక్రమాలే ఇప్పటికి కూడా కనిపిస్తున్నాయి అన్నారు. నెల్లూరుసిట ీనియోజకవర్గం లోని తొమ్మిదో డివిజన్పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు.ఇంటింటికి వెళ్లిపొంగూరునారాయణని గెలిపించాలని అభ్యర్థించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గడపకు తీసుకెళ్లారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తవ్వాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. తద్వారా దోమలు లేని నగరంగా నెల్లూరు అభివృద్ధి చెందుతుంది అని వెల్లడించారు. నెల్లూరు సిటీకి తాగునీటి పథకం కూడా వైసిపి నిర్లక్ష్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కువ్వరపు బాలాజీ, పకాల పెంచిలయ్య, కొండ్రగుంట సురేష్, మినుకు చంద్ర మౌల్లి,శ్రీకాంత్, ఎక్కుల సుధాకర్, తాలూరు సుబ్రహ్మణ్యం, నెలటూరు సుబ్బాలక్ష్మి, మహిళా శక్తీటీం,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

కోవూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హామీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కోవూరు నియోజక వర్గంలో ప్రతి కార్యకర్తకు తానుఅందుబాటులో ఉండిసమస్యలు పరిష్కరిస్తామని కోవూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిస్పష్టం చేశారు.నియోజకకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,దినేష్రెడ్డితో సమన్వయం చేసుకుని ముందుకు సాగుతామని చెప్పారు. సోమవారం నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థివేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుటుంబాన్నిమర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని రామమూర్తి నగర్లో పోలంరెడ్డిఇంటికి చేరుకున్న విపిఆర్ దంపతులు, వారితో వివిధ అంశాలపై చర్చించారు.ఈసందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో శ్రీనివాసులురెడ్డి, దినేష్ రెడ్డిల సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించామన్నారు. ప్రతి కార్యకర్తకు పోలంరెడ్డి కుటుంబం నుంచి ఎలాంటి సహకారం ఉంటుందో అలాంటి ఆదరణే ఉంటుందన్నారు. ఎవరికీ ఎలాంటి అపోహలు వద్దని, నిత్యం మీకు అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చామనిపేర్కొన్నారు.ప్రతికార్యకర్తకుఒకఫోన్కాల్దూరంలోనే ఉంటామన్నారు.ఈఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిని, కోవూరు ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే.. కోవూరును, జిల్లాను అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.అనంతరం దినేష్ రెడ్డిగారు మాట్లాడుతూపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకు ప్రశాంతి రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు

2

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

- జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్ ఆదేశం

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు : ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాం గం,రాజకీయ పార్టీల పరస్పర సమన్వయం ఎంతో అవసరమని, రాజకీయ పార్టీల నాయకులు భారత ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా అర్థం చేసుకొని జిల్లా యంత్రాంగానికి తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులకుసూచించారు. సోమవారం కలెక్టరేట్లోనిఎస్ఆర్ శంకరన్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘంనిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళినిఅమలు చేసేందుకు సహకరించాలని కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరూ నామినేషన్ల పత్రాలుఅఫిడవిట్లో తప్పులు లేకుండా సమర్పించడం, నూతన బ్యాంక్ అకౌంట్ ప్రారంభించడం, అభ్యర్థుల ఖర్చు వివరాలు, సెక్యూరిటీ డిపాజిట్ చెల్లింపు, వాహనాలు, సమావేశాలు, సభలు,ర్యాలీలకు అనుమతులు మొదలైన అంశాలకు సంబంధించి నిబంధనలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని ఎటువంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల ప్రక్రియలో జిల్లా యంత్రాంగానికి తోడ్పాటు అందించాలని కోరారు.ఏప్రిల్ 18న ఫామ్-1 విడుదలచేస్తూ ఏఏప్రాంతాల్లో నామినేషన్లు స్వీకరిస్తామో తెలియజేస్తామన్నారు. నెల్లూరు పార్లమెంటుకుసంబంధించి జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా ఉంటారని, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సబ్ కలెక్టర్, కావలి,ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆర్డీవోలు, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గానికి జాయింట్ కలెక్టర్, నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గానికి మున్సిపల్ కమిషనర్, నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఆర్డీవో నెల్లూరు, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి స్పెషల్ కలెక్టర్ తెలుగు గంగ, ఉదయగిరి నియోజకవర్గానికి ఆత్మకూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వెంకటగిరి నియోజకవర్గానికి తిరుపతి సబ్ కలెక్టర్ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.పార్లమెంట్ నియోజకవర్గానికి సెక్యూరిటీ డిపాజిట్గా 25 వేలు, అసెంబ్లీ నియోజకవర్గానికి10 వేలు చెల్లించాల్సి ఉంటుందని,అన్ని జనరల్ స్థానాలుఅయినప్పటికీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50శాతం మినహాయింపు ఉంటుందన్నారు.అభ్యర్థులునామినేషన్ పత్రాలు పూర్తి చేసే సమయంలో అప్రమత్తంగాఉండాలని, ఇటువంటి తప్పులు, కొట్టివేతలు లేకుండా అన్ని ఖాళీలను పూర్తిగా నింపాలన్నారు. ఫామ్ ఏ,ఫామ్ బిలలో ఇంకుతో మాత్రమే సంతకాలు చేసి ఉండాలని సూచించారు.అన్ని సరైన పత్రాలను రిటర్నింగ్అధికారికి అందజేసి ప్రమాణం

2

ఎన్నికల కోడ్ వచ్చినాఆగని కాకాణి దోపిడీ-సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పొదలకూరు మండలం మొగళ్లూరులో అక్రమ మైనింగ్ యథేచ్ఛగా జరుగుతోంది. అని మీడియాతో మాజీ మంత్రి సోమిరెడ్డి అన్నారు. సోమవారం పొదలకూరు మండలంలోని మొగళ్లూరులో అక్రమమైనింగ్ జరుగుతున్నదని ఆయన ప్రత్యక్షంగా మీడియాకు చూపిస్తూ, రెవెన్యూ రికార్డుల ప్రకారం అటవీ శాఖ భూమిగా ఉంది.వారేమో రెవెన్యూ భూమి అనిచెబుతున్నారు. మొత్తానికిప్రభుత్వభూమే అక్రమ మైనింగ్పై చర్యలు తీసుకోవాలని ఫిబ్రవరి 12నే మా నాయకులు స్పందనలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారుఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా కలెక్టర్ తీసుకున్న చర్యలు శూన్యం బ్లాస్టింగ్ తో లోతైన గుంతలు చేయడంతో పాటు కనిపించకుండా మట్టికట్టలు వేసి అక్రమాలకు పాల్పడుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గంఈ రోజుకీ కూడా అక్రమ మైనింగ్ యథావిధిగా సాగుతోంది. జీపీఎస్ ఆధారిత ఫొటోలతో సహా కలెక్టర్ కు పంపాము ఎన్నికల కోడ్ అమలులోఉండటంతో ఇప్పుడు మైనింగ్అధికారులనుపంపామంటున్నారు. రెవెన్యూ శాఖ ఏం చేస్తోంది ఒక సామాన్యుడు ఇంటి అవసరాలకు ట్రక్కుతోమట్టితీసుకెళుతుంటే నాన్ బెయిలబుల్ కేసు పెట్టి వెంటాడుతున్న సర్కిల్ ఇన్స్పెక్టరుకు ఈ దోపీడీ కనిపించలేదాఇప్పటికే వరదాపురంలో వందల కోట్ల దోపిడీ జరిగింది. ఇప్పుడు మొగళ్లూరులో అంతకు మించి అక్రమ మైనింగ్ జరుగుతున్నట్టు కనిపిస్తోంది. మరుపూరులోనూ అదే పరిస్థితి వరదాపురంలో రూ.500 కోట్లు, మొగళ్లూరులో మరో మరో రూ.500 కోట్ల విలువైన క్వార్ట్జ్ ను కాకాణి మైనింగ్ మాఫియా ఎత్తేస్తుంటే

2

సంక్షేమ పథకాల అమలు జగనన్నకే సాధ్యం

ఉదయగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-జలదంకి : రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు ముఖ్యమంత్రి జగనన్నకే సాధ్యమని, మరలా రాష్ట్రానికి జగనన్ననే ముఖ్యమంత్రిగా చేసుకుంటే కులమత పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతాయని వైఎస్ఆర్సిపి ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఎందరో ముఖ్యమంత్రులు వచ్చారు కానీ, వైయస్సార్ పాలన రాష్ట్రంలో స్వర్ణ యుగమన్నారు. వైయస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ ప్రజలంతా మెచ్చుకునేలా ఉన్నాయి అన్నారు. ఆనాడు వైయస్సార్ ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. అలాంటి నేత తనయుడు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కుల మత పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తండ్రిని మించిన తనయునిగా పాలన చేశారన్నారు. అలాంటి జగనన్నను మరలా ముఖ్యమంత్రిని చేసుకుంటేనే మన రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలతో రాష్ట్ర ప్రజలంతా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, లేనిపోని హామీలతో మభ్య పెట్టేందుకు మూడు పార్టీలు కలిసి మీ ముందుకు వస్తాయని వారి మాటలు నమ్మి ఇబ్బందులు పడవద్దు అంటూ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రజలకు తెలియజేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే జగనన్న ఆశయమన్నారు. త్వరలో జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగావిజయసాయిరెడ్డి వైసిపి పార్టీ తరపున ఎన్నికల పోటీలో నిలిచామని, ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం జలదంకి మండలంలోని కృష్ణాపాడు, సోమవరప్పాడు,

2

అవినీతి, అక్రమాలు, భూకబ్జాలకు పెట్టిన పేరు బుర్రా

కనిగిరిలో చెల్లని నాణెం కందుకూరు కొచ్చింది

బుర్రా రాకతో రాజకీయ వాతావరణం కలుషితం

ఎమ్మెల్సీ భూమిరెడ్డి, ఇంటూరి, రూప్కుమార్యాదవ్ల విమర్శ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ పెద్ద అవినీతిపరుడు. అక్రమాలు, భూకబ్జాలతో కనిగిరి ప్రజలను ఇబ్బంది పెట్టి వందల కోట్లు దోచుకున్నాడు. ఇతని అరాచకాలు భరించలేక, మధుసూదన్ ను ఓడించి తీరుతామని అక్కడి ప్రజలు తిరగబడడంతో, జగన్మోహన్ రెడ్డి కనిగిరిలో చెత్తను కందుకూరు పంపించారని ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్లు విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బుర్రా మధుసూదన్ వ్యవహార శైలి కారణంగా, కందుకూరులో రాజకీయ వాతావరణం కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. శాంతిభద్రతలు అదుపు తప్పుతాయి. సౌమ్యుడు, అందరివాడు, స్థానికుడైన ఇంటూరి నాగేశ్వరరావు కావాలో... స్థానికేతరుడు, అక్రమార్కుడైన మధుసూదన్ కావాలో విజ్ఞులైన కందుకూరు ప్రజలు ఆలోచించి తీర్పునివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇంటూరి నాగేశ్వరరావు గత రెండేళ్ల నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిత్యం ప్రజల మధ్య ఉంటున్నారు. కందుకూరు నియోజవర్గ ప్రజలందరూ ఆయనకు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరుతున్నాను. రాబోయే

2

అవినీతి, అక్రమాలు, భూకబ్జాలకు పెట్టిన పేరు బుర్రా

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో కందుకూరులో ఈసారి నాగేశ్వరరావు గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆయన చరిత్ర సృష్టించబోతున్నారు.కందుకూరు నియోజకవర్గంలోని రెడ్డి సోదరులు కూడా ఒక్కసారి ఆలోచించండి. జగన్ చుట్టూ ఉన్న నలుగురైదుగురు రెడ్లకు తప్ప మిగతా వారికి ఆయన చేసింది ఏమీ లేదన్నారు. నా బీసీలు అంటూనే టికెట్ల విషయంలో బీసీలను నిలువునా మోసం చేశారు. రాష్ట్ర పోలీసులతో ఎన్ని ఆటంకాలు సృష్టించినా, చివరకు బొప్పూడి సభ విజయవంతమైందన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కనిగిరిని దోచుకున్న ఘనుడు బుర్రా మధుసూదన్. ఆయన అవినీతిపై అక్కడి ప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. నేను ఇన్చార్జ్‌గా వచ్చిన రెండేళ్లలో శాంతిభద్రతల పరంగా కందుకూరులో ఎలాంటి సమస్య రాలేదు. నేను వివాదాలకు వెళ్లేవాడిని కాదు. అందరితో ఫ్రెండ్లీ వాతావరణం కొనసాగించే తత్వం నాది. అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కందుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం. రోడ్లన్నీ దారుణంగా ఉన్నాయి. ఓట్ల కోసం వచ్చే వైసీపీ నేతలు, ఈ ఐదేళ్లలో ఏమి అభివృద్ధి పనులు చేశారో సమాధానం చెప్పాలన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో నిన్న బొప్పూడిలో జరిగిన సభ మహా సక్సెస్ అయ్యిందన్నారు. రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ స్థానానికి పోటీ చేయబోతున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కందుకూరు అసెంబ్లీకి పోటీ చేయబోతున్న ఇంటూరి నాగేశ్వరరావు. ఇద్దరూ మచ్చలేని నాయకులన్నారు. అటువైపు పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి, మధుసూదన్ ఇద్దరు అక్రమార్కులేనన్నారు.ఈ 55 రోజులు ప్రతి ఒక్కరూ కష్టపడితేనే గెలుపు సుసాధ్యం అవుతుందన్నారు.. అలాగే జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలను కలుపుకొని వెళ్లాలని కోరుతున్నాను. ఈ సమావేశంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, ఇంకా పలువురు నాయకులు హాజరయ్యారు.

ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. పార్టీకి చేసిన సేవలను తప్పకుండా గుర్తిస్తామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా ప్రశాంతి రెడ్డి గెలుపునకు శ్రమిస్తామని వివరించారు. ప్రతి ఒక్క కార్యకర్త ప్రశాంతి రెడ్డి గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఇల్లు తిరిగి తెలుగుదేశం పార్టీ గెలుపు ఎంత ఆవశ్యకమో వివరిస్తామని అన్నారు.ప్రశాంతి రెడ్డినాయకత్వంలో ప్రతికార్యకర్తకున్యాయంజరుగుతుందనిఆయనవ్యాఖ్యానించారు.కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

యాలనిచెప్పారు.అభ్యర్థులుభారత ఎన్నికలకమిషన్ ప్రకటించిన షెడ్యూల్ మేరకుతేదీలను రాజకీయ పార్టీల ప్రతినిధులుఎప్పటికప్పుడుగుర్తుంచుకోవాలన్నారు. దేశవ్యాప్తంగాఏడు విడతల్లో పోలింగ్ ప్రక్రియ జరగనుండగా, మన రాష్ట్రంలో నాలుగో విడతలో పోలింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఏప్రిల్ 18నుంచినామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని,ఏప్రిల్ 25 నామినేషన్ ప్రక్రియ ముగుస్తుందని చెప్పారు. ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటీని, 29న నామినేషన్ల విత్ డ్రా ఉంటుందన్నారు.మే13వ తేదీన పోలింగ్ జరుగుతుందని, జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ ముగుస్తుందన్నారు. జూన్6తోఎన్నికలప్రక్రియపూర్తవుతుందని కలెక్టర్ వెల్లడించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నామినేషన్ తో పాటు అఫిడవిట్ ను అభ్యర్థులు ఫామ్ 26 ద్వారా అందజేయాల్సి ఉంటుందని, రిటర్నింగ్ అధికారి సమక్షంలో ప్రమాణం చేయాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ వేసే సమయంలో 100 మీటర్ల దూరం వరకే వాహనాలకు అనుమతి ఉంటుందని, ఆపై మూడు వాహనాలకు అనుమతి ఉంటుందని, ఆర్ వో చాంబర్లో అభ్యర్థితోపాటు మరో నలుగురికి ప్రవేశం ఉంటుందని చెప్పారు. భారీ ర్యాలీలు, సభలు, ప్రచారాలకు ముందస్తుగానే సంబంధిత ఆర్వో వద్ద అనుమతి తీసుకోవాలని సూచించారు. టీవీ ఛానళ్లు, సోషల్ మీడియా, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ఛానల్ మొదలైన ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన మాధ్యమాలు ప్రసారం చేసే అభ్యర్థుల ప్రకటనలు, బల్క్ ఎస్ఎంఎస్‌లు, వాయిస్ మెసేజ్‌లను ప్రసారం చేసే ముందుఎంసిఎంసికమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, ట్రైన్ కలెక్టర్ సంజనాసింహ, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైయస్సార్సీపి నుంచి మురళీధర్ రెడ్డి, టిడిపి నుంచి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, రసూల్, బిజెపి నుంచి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నుంచి బాల సుధాకర్, సిపిఎం నుంచి అజయ్ కుమార్, పెంచల నరసయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు జగనన్నకే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

బోయల్పాడు గ్రామాలలో వైయస్సార్సీపి విజయసంకల్ప యాత్ర నిర్వహించారు. నాయకులు చేపూరు శ్రీనివాసులు రెడ్డి, గోపాల్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, వెంకట్రామిరెడ్డిల ఆధ్వర్యంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డి పర్యటన కొనసాగింది. ఆయా గ్రామాలతో పాటూ , ఎస్టీ ,ఎస్సీ, బీ సీ కాలనీలలో మహిళలు మంగళ హారతులతో పూల వాన కురిపిస్తూ మేకపాటికి స్వాగతం పలికారు. ఉత్సాహ భరితమైన వాతావరణంలో ఎండను సైతం లెక్కచేయక నాయకుల పర్యటన సాగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి, పార్టీ జిల్లా రైతు విభాగ జనరల్ సెక్రెటరీ రావి ప్రసాద్ నాయుడు, సర్పంచ్ లు తమ్మినేని సతీష్, బోడి మల్ల కృష్ణారెడ్డి, ఎంపీటీసీ వాసిపల్లి లీలావతి, సొసైటీ మాజీ అధ్యక్షులు గుర్రం జగ్గయ్య నాయుడు,నాయకులు గుమ్మిడి రమేష్, కె భాస్కర్ రెడ్డి, ఎస్.కె ఆయేషా, చేరెడ్డి మస్తాన్ రెడ్డి, బిజ్జం ఎరుకల రెడ్డి,బడే వినయ్ , దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, సురే శేషారెడ్డి,పసుపులేటి ప్రసాద్, గుమ్మలంపాటి కళ్యాణ్, పరుసు మాల్యాద్రి, యనమల ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఒంగోలు రాఘవేంద్ర, గోసు మధు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విఫలమైన ప్రతిపక్ష కూటమి ప్రజాగళం :ఎంపీ విజయసాయి రెడ్డి



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాష్ట్రంలో ప్రతిపక్ష కూటమి (తేదేపా, జనసేన, బీజేపీ) ఆదివారం చిలకలూరిపేటలో ప్రజాగళం పేరుతో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పనితీరును ప్రశంసించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సోమవారంపలుఅంశాలువెల్లడించారు.రాష్ట్రంలో గృహనిర్మానం, మంచీనీటి సరఫరా, ఆరోగ్యానికి సంబంధించినవిభిన్నపథకాలు ప్రభుత్వంయంత్రాంగంసమర్ధవంతంగా అమలుచేస్తోం దనిప్రధాని కొనియాడడంవైఎస్సార్సీపీ ప్రభుత్వం ట్రాక్ రికార్డుకుఅద్దం పడుతోందని అన్నారు. ప్రతి పక్షకూటమినిర్వహించిన ప్రజాగళం సభ పూర్తిగా విఫలమయ్యిందని, ప్రజలఅంచనాలను ఏమాత్రం అందుకోలేక పోయిందని విజయసాయి రెడ్డి అన్నారు. సభలో కొత్త వాగ్దానాల ఊసేలేదని, పాత వాగ్దానాలకు సంబంధించి ఎటువంటి తీర్మాణం లేదని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ఎటువంటి విజన్ ప్రస్తావనే లేదని అన్నారు. మొత్తంగా ప్రజాసమస్యలు అర్థం చేసుకోవడంలో పూర్తి వైఫల్యం చెందారని అన్నారు. ఇది కేవలం వారి కూటమికి సంబంధించి ప్రతికూల ప్రచారం గానే మిగిలిందని అన్నారు.

ప్రశాంతమ్మ కోసం కదిలొస్తున్న పల్లెజనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :కోవూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోసం పల్లెజనం తరలి వస్తున్నారు. రోజురోజుకు వి.పి.ఆర్ నివాసానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పోటెత్తుతున్నారు. సోమవారం ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామానికి చెందిన చెవూరు శ్రీనివాసులు రెడ్డి, చెవూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు నెల్లూరులోని వి.పి.ఆర్ నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూఎన్నికల్లో కోవూరు ఎమ్మెల్యేగా ప్రశాంతి రెడ్డిని తప్పకుండా గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ప్రశాంతిరెడ్డి గెలిస్తేనే నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు, గద్దల కాల్వ సంఘానికి చెందిన పలువురు గిరిజనమహిళలు ప్రశాంతి రెడ్డిని కలిశారు.

మళ్లీ వైసీపీ ప్రభంజనం ఖాయం : మేకపాటి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాష్ట్ర ప్రజలందరికి సంక్షేమాన్ని, అభివృద్ధిని అందచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంట నడిచేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారుని, రాష్ట్రంలో జనమందరి మద్దతుతో వైఎస్సార్సీపీ మళ్లీ ప్రభంజనం సృష్టిస్తుందని ఆత్మకూరుఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే మేకపాటివిక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవయాత్ర సోమవారం చేజర్ల మండలం పాడేరు, బీవీకండ్రిక, సీవీకండ్రిక, చిత్తలూరు గ్రామాల్లో నిర్వహించారు. విజయీభవయాత్రలో సాగిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల సంక్షేమాన్నిప్రజలకు వివరిస్తూ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలు తమ దృష్టికి తెచ్చిన అభివృద్ధి పనులనువివరించేందుకువిజయీభవ యాత్రనుకొనసాగిస్తున్నామనిపేర్కొన్నారు.పాడేరు గ్రామంలో జరిగిన విజయీభవయాత్రలో ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో డీబీటీ, నాన్ డీబీటీ పథకాల కింద రూ.8.97 కోట్ల వరకు ప్రజలకు అందచేయడంజరిగిందనివివరించారు గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.13.7 లక్షలు అభివృద్ధి పనులకు అందచేశామని159 మంది రైతుల భూసమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు.16 బోర్లు ఏర్పాటుకు రూ.28 లక్షలు అందచేయడం జరిగిందని అన్నారు. జగనన్న లే అవుట్లకు రూ.25 లక్షలు, స్వంతస్థలం కలిగిన వారికి రూ.34.8 లక్షలు అందజేశామన్నారు.

ఎన్నికల కోడ్ వచ్చినాఆగని కాకాణి దోపిడీ-సోమిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు పట్టదా.ఎవరినిచూసి భయపడి మౌనం వహిస్తున్నారు ఈ ఐదేళ్లలోనే విరువూరు నుంచి రూ.500 కోట్ల విలువైన ఇసుకను కూడా అక్రమంగా లేపేశారు అక్రమ మైనింగ్ దందా కాకాణిదే కాబట్టి అధికారులు అటువైపు కూడా చూడలేదుఇప్పుడు ఎన్నికలకోడ్ అమలులోకిరావడంతో అధికారులను పంపికలెక్టర్యాక్షన్చేస్తున్నారు. మొగళ్లూరులో జరుగుతున్న అక్రమ మైనింగ్ దందాను మొత్తం వీడియో రికార్డింగ్ చేశాం. ఒక్క రాయిని ఇక్కడి నుంచి దాటించినా ఊరుకునే ప్రసక్తే లేదు ప్రతి ఆధారాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికితీసుకెళుతున్నాం.వెంకటాచలం మండలంలో గ్రావెల్ నుంచి ఈ రోజు మొగళ్లూరులో మైనింగ్ వరకు ఐదేళ్లలో కాకాణి గోవర్ధన్ రెడ్డి రూ.4 వేల కోట్లకు పైగా దోచేశాడు వేల కోట్లు దోచేసినా కాకాణికి దురాశ ఇంకా తగ్గలేదు. ఈ వేల కోట్ల సంపదను ఏం చేసుకుంటాడో సర్వేపల్లి నియోజకవర్గంలో 90 వేలలకు పైగా నివాసాలున్నాయి. వాటిలో 20 వేల ఇళ్లను మినహాయించి, మిగిలిన 70 వేల ఇళ్లకు ఇంటికి రూ.2 లక్షలు చొప్పున పంచినా ఆయనకు పోయేదేమీ లేదు.1400కోట్లుపంచేసిఎన్నికలకుదూరంగా ఉండు.అత్యంత అవినీతి పిశాచి అయిన కాకాణికి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఆ జగన్మోహన్ రెడ్డి ఎలా అవకాశం కల్పించాడో మొత్తానికి కాకాణి గోవర్ధన్ రెడ్డికి రాజకీయంగా పోయే కాలం దగ్గరపడింది. అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు..

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మర్రిపాడు.మండల కేంద్రం లో సోమవారం నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా శాఖ అధికారులు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి రోజు విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకుని హాల్ టికెట్ నెంబర్లు సరిచూసుకొని వారికి కేటాయించిన గదుల్లోకి వెళ్లారు. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు పరీక్ష కేంద్రాల వద్దకు రావడంతో పరిక్ష కేంద్రాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. మర్రిపాడు జెడ్పి ఉన్నత పాఠశాలలో 169మందికి 156 హాజరవ్వగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 130మందికి 127మంది విద్యార్థులు పరీక్ష రాసనట్టు జడ్పీ ఉన్నత పాఠశాల పరీక్షల చీఫ్ పద్మలత, ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ మాలకొండయ్య తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ విధించి బందోబస్తు ఏర్పాటు చేశారు.

పొగాకు బ్యారెన్ దగ్ధం రూ.10లక్షలు ఆస్తినష్టం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు తెల్లపాడు ముస్తాపురంలో సోమవారం పొగాకు బ్యారెన్ దగ్ధమైన ఘటనలో రూ.10 లక్షలు ఆస్తినష్టం వాటిల్లింది. ఆత్మకూరు అగ్నిమాపక దళ సిబ్బంది తెలిపిన వివరాల మేరకు తెల్లపాడు ముస్తాపురంకు చెందిన నాదెళ్ల సుబ్బారావు అనే రైతుకు చెందిన పొగాకు బ్యారెన్‌లో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించాయి. దీంతో రూ.10లక్షల మేర ఆస్తినష్టం సంభవించింది. సమాచారం అందుకున్న ఆత్మకూరు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఘటన స్థలాన్ని డీసీపల్లి పొగాకు బోర్డు ఫీల్డ్ అసిస్టెంట్ ప్రకాష్, దివ్యలు పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. తాము అగ్నిప్రమాదంతో పూర్తిగా నష్టపోయా మని, ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతు సుబ్బారావు వేడుకొంటున్నారు.

దస్తావేజులు దారిపోయినవి

ఎల్.జ్యోతి భర్త ఎల్.ప్రసాద్, ఎల్. వివేక్, తండ్రి ప్రసాద్, నివాసం మాలవ్య నగర్, గూడూరు, తిరుపతి జిల్లా. మేము మాలవ్యనగర్ లోని మా ఇంటి నుండి గూడూరు పాత బస్టాండుకు దస్తావేజుల జిరాక్స్ కోసం ఆటోలో పోవుచుండగా నా యొక్క ఒరిజినల్ దస్తావేజులు దారిపోయినవి. దస్తావేజు నెం: **3246/2016.** ఈ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల మూడు రోజుల లోపల క్రింది అడ్రస్సుకు తెలపగలరు.

ఎం.క్రిష్ణ కిషోర్, అడ్వకేట్
డోర్‌నెం: **2/208**, నరసింగరావు పేట,
గూడూరు, తిరుపతి జిల్లా,**524 101**
ఫోన్‌నెం: **9966424022**

గౌరవరంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల క్లీన్ అండ్ గ్రీన్

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోగల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు గౌరవరం గ్రామంలో ఏడురోజులుపాటు స్పెషల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ జేఎన్టీయూఏ అనంతపురంవారి ఆదేశాలమేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు గ్రామంలో గల పాఠశాల, అంగన్వాడి కేంద్రము మరియు గుడి పరిసరాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం చేపట్టినట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధిక అంగన్వాడీ టీచర్ మల్లేశ్వరి సచివాలయం సిబ్బంది ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఏ కిరణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్లతో బుర్రా మధుసూదన్ ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు నియోజకవర్గం నుంచి విచ్చేసిన దైవ సేవకుల ఆశీర్వాదం తనకు వుండాలని ఆకాంక్షిస్తూ వైయస్సార్ సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక విజయ బాలాజీ కళ్యాణ మంటపం లో జరిగిన ప్రార్థనా కార్యక్రమంలో వైయస్సార్ సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రభువైన యేసుక్రీస్తు బోధనలు అనాధలు, అభాగ్యులకు అందిస్తూ వారి జీవితాలను బాగుపర్చాలనే మీ సేవా తత్తపరతకు తోడుగా పేదల పక్షాన నిలబడి సంక్షేమం అభివృద్ధి అందించిన జగనన్న రాజ్యం మరలా రావాలి పేదల మోములో వెలుగులు నిండాలి అని అన్నారు. కాపరులు తమ గొర్రెలను కాపాడినట్లు సంఘకాపరులైన మీరంతా సంఘస్థుల సంక్షేమం కోసం కృషి చేయాలని మనవి చేసారు. ముందుగా ప్రార్థన తో కార్యక్రమం ప్రారంభం అయ్యింది .యేసుక్రీస్తు దీవెనలు బుర్రా మధుసూదన్ యాదవ్ పైన ఆయన కుటుంబం పైన నిండుగా మెండుగా వుండాలి అని సంఘకాపరులు అందరూ ముక్త కంఠంతో ఆశీర్వాదం అందించారు . ఈకార్యక్రమంలో పాస్టర్లు బాలసుందరం, బొనిగెల శ్యాం, గోనుగుంట తిమోతి, దువ్వూరి యాకోబు, గడ్డం జాన్, ఎపఫ్రా, పొనుగోటి ప్రభాకర్, అనీల్, ఆలూరి కాలేబు, గిరి రమేష్, సుభాష్ పాల్, శ్యామేలు ,జి జాన్, ఆల్బర్ట్ చంద్ర పాల్,నజరేయ తదితరులు అన్ని మండలాల నుంచి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వైయస్సార్ సిపి పట్టణ జిల్లా రాష్ట్ర నేతలు హాజరయ్యారు.

కందుకూరు టిడిపిలో అనిశ్చితి: ఇంటూరి రాజేష్ ఉద్ఘాటన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీలో అనిశ్చితి నెలకొన్నదని నెల్లూరు జిల్లా తెదేపా పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ అన్నారు. సోమవారం సాయంత్రం తన కార్యాలయంలో పాత్రి కేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కందుకూరు నియో జకవర్గంలో పార్టీ ప్రతిష్టంభనలో ఉన్నప్పుడు తాను ముందుండి నడిపించా నన్నారు.క్యాడర్లో నూతన ఉత్సాహాన్ని నింపానని పార్టీకి సేవ చేయడమే తన ప్రథమ ప్రాధమ్యంగా భావించి, ప్రతి కార్యకర్తకు అండగా నిలిచానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కొన్ని వేల మంది కార్యకర్తలు తనను నమ్ముకుని ఉన్నారని తనకు అవకాశం వస్తుందని వారంతా కూడా ఆశతో వేచి చూశా రన్నారు. కానీ దానికి భిన్నంగా పరిస్థితులు నెలకొన్నాయని రాజేష్ తెలిపారు, ఈ విషయంపై కార్యకర్తలు తనకు మీ వెంటే మా పయనం అని చెబుతు న్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి. రూప్ కుమార్ యాదవులు కూడా ఈ విషయాన్ని అధిష్టానానికి తెలియజేస్తామని చెప్పినట్లు ఆయన వివరించారు. గెలిచేవారికి టికెట్ ఇవ్వాలనేది తమ అభిమతం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటూరి రాజేష్ అనుయాయులు, అభిమానులు తెదేపా కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు..

కొండబిట్రగుంటలో హుండీలెక్కింపు

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ బిలకూటక్షేత్ర ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమం ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు రెండు నెలలకు గాను స్వామివారికి వచ్చిన కానుకలు లెక్కించగా 1019741రూపాయలు రాబడి లభించింది పై కార్యక్రమంలో ఆలయ ముఖ్య కార్యాల నిర్వహణ అధికారి అరవ రాధాకృష్ణ పాలకమండలి సభ్యులు అధికారులు దేవస్థానం సిబ్బంది విశ్రాంత బ్యాంకు ఉద్యోగులు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

విజయం ఖాయం కావడంతోనే కావ్యపై వ్యక్తిగత దూషణలు

- ప్యాకేజీల కోసం విమర్శలు సరికాదు- టీడీపీ నేతల మండిపాటు

విశాలాంధ్ర - కావలి : తెలుగుదేశం - జనసేన - బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి విజయం ఖాయం కావడంతోనే ఆయన పై వ్యక్తిగత దూషణలు దిగుతున్నారని కావలి టీడీపీ నేతలు పేర్కొన్నారు. సోమవారం కావలి టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఏ ఎన్నికల్లో కూడా వారి సొంత బూత్ లో మెజారిటీ తెచ్చుకోని వాళ్ళు, వలస పక్షులు క్రిష్ణారెడ్డి పై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. వైసీపీ మొత్తం విధ్వంసక పాలన కాదా? అని ప్రశ్నించారు. కావలి లో ఎన్టీఆర్ విగ్రహం కూల్చింది, అమృత్ పథకం పైలన్ కూల్చింది వైసీపీ ప్రభుత్వంలో కాదా? అని ప్రశ్నించారు. జర్నలిస్ట్ లపై దాడులు జరిగింది వాస్తవం కాదా? అన్నారు. 42 ఏళ్లుగా క్రిష్ణారెడ్డి స్నేహితుడని చెప్పుకునే అన్నపూర్ణ శ్రీను తెలుగుదేశం పార్టీలో క్రిష్ణారెడ్డి కి టికెట్ రాగానే చెడ్డవాడు అయ్యాడా? అని ప్రశ్నించారు. ప్రజాహితంగా ఎన్నికలు జరగాలని, టీడీపీ శ్రేణుల్లో నైతిక స్ఫూర్తిని నింపుతూ కొంత జోష్ చూపడం క్రిష్ణారెడ్డి చేసిన తప్పా? అని అన్నారు. వైసీపీ నాయకులు అక్రమాస్తులు సంపాదించుకోవడం తప్ప అభివృద్ధి చేసింది లేదన్నారు. ఆడబిడ్డల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ద్రోణాదుల వెంకట్రావు ఉద్యోగం పోయిందా? లేక ఎమ్మెల్యే నిన్ను ఇరికిస్తే ఉద్యోగం పోయిందా? మరి వైసీపీ లోకి ఎందుకు వెళ్లినట్లు అని అన్నారు. టీడీపీ లో మూడు సార్లు టికెట్ ఇచ్చిన ఓడి పోయింది నిజం కాదా? మీకు గౌరవం ఇచ్చింది టీడీపీ కాదా? అని ప్రశ్నించారు. 2019లో ఓటు వెయ్యకపోయినా టీడీపీ లో స్థానం కల్పించింది నిజం కాదా? అన్నారు. అయినా కావలి పాతూరు గురించి మాట్లాడటానికి పాతూరులో నాయకులు లేరా? అని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి ఉందని చెబుతున్న నువ్వు టీడీపీ ని మోసం చేస్తూ ఇన్ని రోజులు కోవర్ట్ గా పని చేశావా? అని అన్నారు. మీరు పార్టీ మారారు, మీరు వెళ్లిన పని మీరు చూసుకోండన్నారు. కావ్య క్రిష్ణారెడ్డి జోలికొస్తే సహించమన్నారు. ఎవరిని తరిమికొట్టాలో, ఎవరిని ఆదరించాలో ప్రజలు సిద్ధమై పోయి ఉన్నారు. మాల మహానాడు నుండి వలస పక్షి వచ్చిందని, ఎక్కడో నుండి వచ్చి కావలి లో దండకాలు మొదలు పెట్టారన్నారు. వలస వాదులు వచ్చి ఎదో మాట్లాడుతున్నారని, ఉలవపాడు పోలీస్ స్టేషన్ నుండి ఒంగోలు దిశ పోలీస్ స్టేషన్ వరకు కేసులు ఆయన పై ఉన్నాయన్నారు. అసలు మైనింగ్ దగ్గర 100 ఎకరాల స్థలం ఉందా? అక్కడ ఎస్సి, ఎస్టీల భూములు కబ్జా అయ్యాయని నీకు ఎవరైనా పిర్యాదు చేశారా? అని ప్రశ్నించారు. మాల మహానాడు ను అడ్డు పెట్టుకొని మాలల మనోభావాలు దెబ్బతీస్తున్నావని మండిపడ్డారు. ఏమి ప్యాకేజి తీసుకొని టీడీపీ నాయకులను విమర్శిస్తున్నారన్నారు. ఉలవపాడు లో నీ ఇంటిని దిగ్బంధం చేస్తే దిక్కు లేదన్నారు. అసలు కావలి లో 2019 నుండి ఇప్పటివరకు అసలు ఏదైనా అభివృద్ధి జరిగిందా? జాతి పరువును తీస్తున్న నాయకులు మాట్లాడుతున్నది ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కావలి కి టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నప్పుడే ఆయన విజయం ఖాయం అయిపోయిందని, ఆయన వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ వ్యక్తిగత దూషణలు చేస్తూ ఆయనపై సోషల్ మీడియా లో ఎన్నో కుతంత్రాలు చేశారని, రోజు రోజుకి ఆయన బలం పెరుగుతుందే కానీ, ఆయన బలహీన పడటం జరగదన్నారు. మరోసారి క్రిష్ణారెడ్డి పై వ్యక్తిగత దూషణకు దిగితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పుటూరు బాల గురుస్వామి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చవల రామకృష్ణ, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు దావులూరి దేవకుమార్, మాల మహానాడు నాయకులు ఎల్లంటి వెంకటేశ్వర్లు, నాయకులు తిరువీధి ప్రసాద్, ఎస్సీ సెల్ రాష్ట్ర సెక్రటరీ ఆత్మకూరు నాగరాజు, పోతుగంటి శ్రీకాంత్, రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి తటవర్తి వాసు, రాష్ట్ర మైనారిటీ సెల్ సెక్రటరీ షేక్ మస్తాన్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు గుండ్లపల్లి శివాజీ, నియోజకవర్గం అధ్యక్షులు కోట రమేష్, బీసీ సెల్ పట్టణ జనరల్ సెక్రెటరీ ఏటూరి శివకుమార్, ఎస్సీ సెల్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ వల్లూరి వెంకట కిరణ్ కుమార్, బొమ్మ శ్రీను, నందమూరి వంశాభిమాని వాయుగండ్ల వెంకటేశ్వర్లు, టిఎన్ టియుసి జనరల్ సెక్రటరీ మోడేగుంట శ్రీనివాసులు, మన్నేపల్లి సత్యానందం (ఎంఎస్), మేడికొండ సుకుమార్, సీనియర్ టిడిపి నాయకులు మొలతాటి మనోహర్, గోళ్ళ వేణు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకాశంలో విద్యార్థినీలు వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : గత రెండు దశాబ్దాల చరిత్రలో "ఈ పెద్దాయన అందరికీ డాడీ" పేరు సాధన, దానిని నిలబెట్టుకోవడానికి అహర్నిశం కృషి చేస్తానని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య విద్యార్థినులకు అభయమిచ్చారు. కాలేజీ గర్ల్స్ హాస్టల్ వార్షికోత్సవ వేడుకలు విద్యార్థినులు సోమవారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ నుండి బుల్లితెర ఏంకర్లు, నటులు శరత్, సౌమ్యలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.విద్యార్థినుల కల్చరల్ ప్రోగ్రామ్స్ లో అడుగడుగునా వారందించిన ప్రోత్సాహం ఎనలేనిదని హాస్టల్ ఇన్ ఛార్జి ఎస్.ఎన్. మీరావలి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంగోలులో ప్రముఖుల సిఫార్సుతో కార్యక్రమానికి వచ్చామని,అయితే వేలాది విద్యార్థినులు హాస్టల్ ఉండటం విశేషం అన్నారు. వారు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలో కూడా సిటీ కాలేజీ విద్యార్థినులకు ధీటుగా ఉన్నాయని వారు ప్రశంసించారు. కందుకూరు లాంటి గ్రామీణ ప్రాంతంలో వేలాది విద్యార్థినులకు హాస్టల్ నిర్వహించడం అసాధారణంగా ఉందని ప్రముఖ టీ.వీ సింగర్ శరత్ యాజమాన్యాన్ని అభినందించారు. భవిష్యత్తులో "ప్రకాశం" లో నిర్వహించే కల్చరల్ ప్రోగ్రామ్స్ లో అతిథులుగా కాకుండా నిర్వహణ బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.రామయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ వేలాదిమంది విద్యార్థినులతో ఈ కాలంలో హాస్టల్ నిర్వాహణ కష్ట సాధ్యమేనని, అయితే కష్టేఫలి సూత్రాన్ని ఇరువురి మధ్య సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగిపోతున్నామన్నారు.దీనివల్ల ఉత్తమ ఫలితాల సాధనతో పాటు, అత్యధిక శాతం విద్యార్థులకు కార్పోరేట్ ఉద్యోగాల కల్పన సంతృప్తినిస్తోందన్నారు.టెక్నికల్ డైరక్టరు డాఎం కె.విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ హాస్టల్ విద్యారులందరికీ నూరు శాతం ఉద్యోగ కల్పనను లక్ష్యంగా పెట్టుకు న్నామన్నారు. హాస్టల్, హాస్టలేతర విద్యార్థులకు ఉద్యోగాల సాధినలో స్వల్ప తేడా ఉంటోందని అనుభవ పూర్వకంగా తెలుసుకున్నట్లు వివరించారు. ప్రస్తుత మూడో సంవత్సరం విద్యార్థినులకు 100 శాతం కార్పొరేట్ ఉద్యోగాలు సాధించగలమని ధీమా వ్యక్తం చేశారు.ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.రవికుమార్ మాట్లాడుతూ యాజమాన్య నిబద్ధత విజయాలకు మూల కారణమన్నారు. విద్యార్థినుల కోలాట నృత్యాలు సామాజిక అరాచకాలపై వేసిన నృత్య రూపకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ను కాలేజీ అకడమిక్ ఇన్ చార్జ్ ఎస్.ఎన్.మీరావాలిని విద్యార్థినులు ఘనంగా సత్కరించారు. హాస్టల్ వార్డెన్లు నరసమ్మ, విజయలక్ష్మి, రాజేశ్వరి లకు విద్యార్థినులు మెమొంటోలను బహుకరించారు. నర్సింగ్ కళాశాల నిర్వాహకురాలు శ్రీమతి డాక్టర్ విజయ శ్రీనివాస్ ఇందిరా దేవి మాట్లాడుతూ సినీ సెట్టింగ్లకు దీటుగా ఓపెన్ ఆడిటోరియంలో అలంకరించి కళల పట్ల ఉన్న సత్తాను ప్రదర్శించడం అభినందనీయం అన్నారు.

వైసీపీలో చేరిన యువతకు ధన్యవాదాలు తెలిపిన బొడ్డు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరులోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో మండల వైసీపీ నేత పాప కన్ను మధుసూదన్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిలు వెంకటగిరి నియేజకవర్గ అభ్యర్థి నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ అభ్యర్థి మేరిగ మొరళీధర్ పాల్గొన్నారు.ఈ ఆత్మీయ సమావేశంలో 300 మంది యువతతో తెగచెర్ల వైఎస్ఆర్ సిపి నాయకులు బొడ్డు మధుసూదన్ రెడ్డి కుమారుడు యువనాయకుడు ఆవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో వైసిపిలో చేరారు. అత్మీయ సమావేశంలో పాల్గోన్న ప్రజా ప్రతినిధులకు నాయకులకు, కార్యకర్తలకు మండల యువనేత బొడ్డు అవినాష్ రెడ్డి ధన్యవాధాలు తెలియజేసారు.

నేడు వేంకటగిరిలో జనసైనికుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర- రాపూరు : వేంకటగిరిలో మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం జరుగుతుందని రాపూరు మండల జనసేన అధ్యక్షులు పొట్టెల్ల పెంచల స్వామి తెలియజేసారు. ఈ సందర్భంగా పోట్టెళ్ల పెంచలస్వామి మాట్లాడుతు, వెంకటగిరి జనసేన కార్యాలయంలో మంగళవారం జనసేనాని ఆత్మీయ సమావేశం జరుగుతున్నందున రాపూరు మండలంలోని ప్రతి గ్రామంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు, అత్మీ యులు, అభిమానులు జనసేన ఆత్మీయ సమావేశంలో పాల్గోనాలని విజ్ఞప్తి చేశారు.

సీపీఎం మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర-అనంతసాగరం : మండలంలో సిపిఎం మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం అనంతసాగరం గ్రామంలోని నేషనల్ ఫంక్షన్ హాల్ నందు మంగవారం మధ్యాహ్నం 3గంటలకు జరుగనుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అన్వర్ భాష ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ సభ్యులతో పాటు పార్టీ అభిమానులు, సానుభూతి పరులు పాల్గొని సమావేశం జయప్రదం చేయవలసిందిగా అన్వర్ బాషా తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, మాజీ జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్,జిల్లా కార్యవర్గ సభ్యులు మూలి వెంగయ్య,జిల్లా కమిటి సభ్యులు గంటా లక్షిపతి జిల్లా కమిటి సభ్యులు మంగల పుల్లయ్య పాల్గొంటారని తెలిపారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఆత్మకూరు పట్టణంలోని ఐదు పరీక్ష కేంద్రాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి రోజు పరీక్షకు ఉదయం 8.30 గంటలకు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకున్నారు. ఆత్మకూరు ఎస్సై ముత్యాలరావు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో పెట్టారు.

మనుబోలమ్మకు స్వర్ణ కవచాలు బహుకరణ

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు గ్రామ గ్రామ దేవత మనుబొలమ్మకు ఆదివారం సాయంత్రం స్వర్ణ కవచాన్ని బహుకరించారు. ఆలయ అర్చకులు సాయి శర్మ అమ్మవారికి పంచామృత అభిషేకములు నిర్వహించి అనంతరం అమ్మవారిని స్వర్ణ కవచాలతో అద్భుతంగా అలంకరించారు. అనంతరం సాంప్రదాయ పద్ధంగా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ స్వర్ణ కవచాలను మనుబోలు గ్రామానికి చెందిన చెన్నూరు కోదండ రామరెడ్డి- అనసూయమ్మ, చెన్నూరు సునీల్-అజిత దంపతులు, రాధికలు సుమారు రూ.2 లక్షల విలువ చేసే స్వర్ణ కవించాలను బహుకరించారని ఆలయ అర్చకులు సాయి శర్మ తెలిపారు.

వేమిరెడ్డితో వాకాటి భేటీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాజ్యసభ సభ్యులు, నెల్లూరు టీడీపీ-జనసేన-బీజేపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, సురేంధర్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు సోమవారం విపిఆర్‌ను కలిశారు.వివిధ అంశాలపై చర్చించారు.అనంతరం కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని కలిసి మాట్లాడారు. కోవూరు నియోజకవర్గంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు మీకు అండగా నిలుస్తారని ప్రచారంలో మీ వెంటే నడుస్తారని ఆమెకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీలోకి భారీ చేరికలు..

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరులోని ఆనం నివాసంలో మర్రిపాడు మండలం పొంగూరు కండ్రిక గ్రామం నుండి గ్రామ సర్పంచ్ గుర్రం మాధవి, భర్త.తిరుపాలుతో పాటు మాదాల కృష్ణయ్య, పొలిమేర మస్తాన్ రెడ్డి, మూలి రమణారెడ్డి,ఉండ్యాల శ్రీనివాసులురెడ్డి, మేకపాటి వెంకటేశ్వర్లు, తిరుమల శెట్టి తిరుపతిరావు, నాగినేని పవన్ కుమార్ మరియు వీరితోపాటు మరో 45 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరందరికీ మాజీ మంత్రి ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

మద్యంషాపులో చోరి..: రూ.3.89 లక్షలు దోపిడీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండ్ వద్దనున్న ప్రభుత్వ మద్యం దుకాణంలో ఆదివారం అర్ధరాత్రి చోరి జరిగింది. పట్టణంలోని 09246 నెంబరు గల షాపు వెనుకవైపు గోడకు రంధ్రం చేసి షాపులోని క్యాష్ బాక్సును గుర్తు తెలియని దొంగలు ఎత్తుకుని వెళ్లారు. సోమవారం ఉదయం దుకాణన్ని తెరిచేందుకు వచ్చిన సిబ్బంది షాపులో దొంగతనం జరిగిన విషయాన్ని గమనించి ఉన్నతాధికారులకు, వారి ద్వారా పోలిసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్సై ముత్యాలరావు సంఘటన స్థలానికి చేరుకుని పూర్తి విచారణ చేపట్టారు. క్యాష్ బాక్సులో రెండు రోజుల కలెక్షన్ నగదు రూ.3.89 లక్షలు ఎత్తుకెళ్లారని సిబ్బంది ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కుళాయి పన్ను బకాయిదారులపై కఠిన చర్యలు

కమిషనర్ వికాస్ మర్మత్ హెచ్చరిక

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నగర వ్యాప్తంగా కుళాయి పన్నులు చెల్లించని మొండి బకాయిదారులను గుర్తించి వారి మంచినీటి సరఫరా కనెక్షన్లు తొలగించాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, సచివాలయం అడ్మిన్ కార్యదర్శులు, అమెనిటీస్ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా నిరంతరం మంచినీటి సరఫరా నిర్వహణ నిమిత్తం పన్నులను బాధ్యతగా చెల్లించి ప్రజలంతా సహకరించేలా అవగాహన కల్పించాలని కార్యదర్శులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఆస్తి, ఖాళీ స్థలం పన్నుల విషయంలో ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు మరియు ఈ ఆర్థిక సంవత్సరం 2023 - 24 రెండవ అర్ధ సంవత్సరం వరకు పన్నులపై విధించిన అపరాధ రుసుము (వడ్డీ) ను ఏక మొత్తంలో చెల్లింపుతో వడ్డీ మాఫీ చేస్తున్నట్లు తెలియజేసారు. పన్ను చెల్లింపుదారులు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరానికి తేది. 31-03-2024 లోపు ఏకమొత్తంలో చెల్లించినట్లైతేనే ఈ వడ్డీ మినహాయింపు వర్తిస్తుందని తెలిపారు. ఆస్తి పన్ను చెల్లింపుదారులు, ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని

వడ్డీ మినహాయింపు లబ్ది పొందాలని కోరుతున్నట్లు కమిషనర్ వెల్లడించారు. పై తెలిపిన పన్నులను నగర పాలక సంస్థ కార్యాలయంలోని పన్నుల వసూల కౌంటర్ తో పాటు నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్పెషల్ కౌంటర్లలో చెల్లించవచ్చునని,అదేవిధంగా పన్నులను ఆన్-లైన్ ద్వారా (https://cdma.ap.gov.in) నెట్-బ్యాంకింగ్ ద్వారా కానీ, డెబిట్ / క్రెడిట్ కార్డు ల ద్వారా కానీ,యూపీఐ ద్వారా కానీ చెల్లించవచ్చని తెలిపారు. మార్చి నెల ముగిసేందుకు ఉన్న మరో 12 రోజుల కాలవ్యవధిని సద్వినియోగం చేసుకుని, నగర పాలక సంస్థ రెవెన్యూశాఖ అధికారులు, సచివాలయ అడ్మిన్, అమెనిటీస్ కార్యదర్శులు పన్ను చెల్లింపుదారులను నేరుగా కలిసి బకాయిల వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్.ఈ సంపత్ కుమార్, రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాంకేతిక పోటీలలో

ప్రకాశం విద్యార్థులకు మూడు బహుమతులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: జాతి స్థాయిలో ఒంగోలు ఫేస్ (అటా నమస్) ఇంజనీరింగ్ కాలేజీ గత రెండు రోజులపాటు నిర్వహించిన జాతీయ సాంకేతికగా పోటీలలో ప్రకాశం (అటానమస్) ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు రెండు విభాగాలలో ప్రథమ,ద్వితీయ స్థానాలను సాధించారని కాలేజీ అకడమిక్ ఇన్ ఛార్జి ఎస్.ఎన్.మీరావలి సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలను(మెరిట్ సర్టిఫికేట్) స్వామి విద్యార్థినులు అందుకున్నారు. మూడో సంవత్సరం ఈఈఈ విద్యార్థినులు అందుకున్నారన్నారు. మూడో సంవత్సరం విద్యార్ది నులు పైథాన్ లాంగ్వేజి ఆలంబనంగా రూపొందించిన ప్రాజెక్టు ఎక్స్ పోకు ప్రథమ తనూష, కే.వినోద్ లు బహుమతిని అందుకున్నారు. రూ 2500 ల నగదును కాలేజీ నిర్వాహకులు విద్యార్థుల బృంద సభ్యుల అకౌంట్‌కు జమ చేశారని మీరావలి హర్ష వ్యక్తం చేశారు. రహదారి ప్రమాదాల నివారణకు అవసరమైన టెక్నాలజీని వారు రూపొందించారు. మూడవ సంవత్సరం విద్యార్థులు టీ.సౌజన్యజీ.వి. శ్రావణీలు రూపకల్పన చేసిన సౌండ్ బ్యాటరీ పత్ర విశ్లేషణ(పోస్టర్) ద్వితీయ బహుమతిని పొందారన్నారు. అలాగే మెకానికల్ విభాగం విద్యార్థులు నానో రోబో టెక్నోలజీ రూపొం దించిన పత్ర విశ్లేషణలో రోబోకు ద్వితీయ బహుమతి లభించింది. పి.పకీ రయ్య, లావణ్య,హారికలు దీన్ని రూపొందించారని మెకానికల్ హెచ్.ఓ.డి డాక్టర్ జి. పున్నారావు వెల్లడించారు. తక్కువ ఖరీదుతో అధిక ప్రతిభను ప్రదర్శించే రోబోను చేయడం విశేషమన్నారు. ఏ పోటీలలోనైనా తమదైన నైపుణ్యంతో ప్రకాశం విద్యార్థులు సాధిస్తున్న విజయాలు తమకు గర్వంగా ఉందని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య వారిని అభినందించారు. సాంకేతిక నైపుణ్యాల మెరుగుదలకు ఆసక్తి ఉన్న విద్యార్థులు తనను సంప్రదిస్తే బాగా రాణించి జాతీయస్థాయిలో ఐ.ఐ.టి, ఎన్.ఐ.టి.టి విద్యార్థులకు దీటుగా తీర్చిదిద్దుతానని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ విద్యార్థులకు అవయమిచ్చారు..

సేవా కార్యక్రమాలలో సొసైటీ ఫర్ యూత్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : వికలాంగ పిల్లలకు అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సొసైటీ ఫర్ యూత్ అండ్ డెవలప్మెంట్ ఎన్జీవో ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని రెడ్ క్రాస్ ఎంఎస్ఆర్ ప్లాస్టిక్ సెంటర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాల చెన్నయ్య మాట్లాడుతూ సొసైటీ సుమారు 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉందని తెలిపారు. అందులో భాగంగా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు సేవా దృక్పథంతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సొసైటీ నిర్వాహకులు పాల్గొన్నారు

విఎస్‌యూ ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు స్పెషల్ క్యాంపు నిర్వహిస్తామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే.విద్యా ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మొదటి రోజు ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.విజయ్ ఆనంద్ కుమార్ విచ్చేసి స్పెషల్ క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదులు బయట నేర్చుకోవలసినది ఎంతో ఉందని దానికిఎన్ఎస్ ఎస్ ఒక మంచి ప్లాట్ ఫామ్ అని అన్నారు.ఎన్ఎస్ఎస్ ద్వారా సామాజిక కార్యక్రమాలలో పాల్గొని పొందటమే కాకుండా వ్యక్తిత్వ వికాసంకూడా మెరుగుపరుచుకోవడానికిసహాయపడుతుందన్నారు.విద్యార్థులందరూ కమ్యూనిటీ డెవలప్మెంట్ సంబంధించిన వివిధ కార్యక్రమాలలో చురుగ్గాపాల్గొని దేశాభివృద్ధిలోతమ వంతు పాత్రను పోషించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించడంలో కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ పూనారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త డాక్టర్ ఉదయ శంకర్ అల్లం, ప్రోగ్రాం అధికారి డాక్టర్ కే.విద్యా ప్రభాకర్,డాక్టర్ ఏ. ప్రవీణ్ కుమార్, డాక్టర్ అనిల్ కుమార్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుతదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయించండి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరులోనికొండాయపాలెంగేట్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనానికి మరమ్మత్తులు చేసేందుకు నిధులు మంజూరు చేయించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మిషన్ జిల్లా శాఖ వర్కింగ్ చైర్ పర్సన్ వైకుంఠం రామకృష్ణయ్య సాంఘిక సంక్షేమశాఖ ఉపసంచాలకులు కె.రమేష్ కు సోమవారంవినతి పత్రం అందజేశారు. వర్షాలు కురిసినప్పుడల్లా అంబేద్కర్ భవనం పైకప్పు ఉరుస్తుందని దీంతో కొంతమేరకు అసౌకర్యం కలుగుతోందని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈభవన నిర్మాణాలు 1980లో ప్రారంభం కాబడిందని ఆయన తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు ఈ భవనానికి ఎలాంటి మరమత్తులు చేపట్టలేదని 44 సంవత్సరాలు అయినందున భవనం కొంతమేరకు దెబ్బ తింది. కనుక తక్షణం ఆ మరమ్మతులను చేయాలని ఆయన డిడి దృష్టికి వినతి పత్రం ద్వారా తీసుకెళ్లారు. అంబేద్కర్ భవనం ప్రాంగణంలోనే దక్షిణం వైపు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మిషన్ కార్యాలయానికి, ఉత్తర భాగంగా ఎస్సీ ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనానికి గదులు కేటాయించారని ఆయన పేర్కొన్నారు. ఈ భవన ప్రాంగణంలోనే గ్రంథాలయం కూడా ఏర్పాటు చేసి ఉన్నారని ఇటీవల సంభవించిన తుఫాను కారణంగా వర్షాలకు తీవ్ర అసౌకర్యానికి గురయ్యామని ఆయన ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఏప్రిల్ నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఈ ఉత్సవాలకు ముందే నిధులు మంజూరు చేసి అంబేద్కర్ భవనానికి మరమ్మత్తులతోపాటు రంగులతో సిద్ధమయ్యేలాతగు చర్యలు తీసుకోగలరనికోరారు.

సాగరంలో ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు

విశాలాంధ్ర-అనంతసాగరం: మండలంలోని సోమశిల, అనంతసాగరం, రేవూరు పరీక్ష కేంద్రాలలో సోమవారం నుంచి ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షలకు 390 మంది పైగా పదోతరగతి విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద నీటి సదుపాయం, వైద్య సదుపాయం కల్పించారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా అనంతసాగరం, సోమశిల పోలీసులు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.